క్లుప్తంగా

సీఎం సహాయనిధి అందజేత



సీఎం సహాయనిధి చెక్కు లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్: మండలంలోని బోయలచిరివెళ్లకు చెందిన రావూరు ఆదిరెడ్డి అనారోగ్యంతో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కారణంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సీఎం సహాయనిధి నుంచి రూ.6 లక్షల మంజూరు చేయించారు. శనివారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని తన నివాసంలో బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నేతలు మంతు శ్రీనివాసులురెడ్డి, చేజర్ల జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి పాల్గొన్నారు.

స్నేహపూర్వకంగా మెలగాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శోభ

కావలి: కళాశాలల్లో విద్యార్థులు రాగింగ్‌కు దూరంగా ఉండాలని, స్నేహ పూర్వకంగా మెలగాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ సూచించారు. పట్టణంలోని విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మండల న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఆమె మాట్లాడుతూ జూనియర్, సీనియర్ అనే వ్యత్యాసం లేకుండా బాగా చదువుకుని భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థాయి చేరుకోవాలని చెప్పారు. ఒక విద్యార్థి మరొక విద్యార్థిని అవహేళన చేయడం, మనసులను గాయపరచడం, హింసలకు గురి చేయడం వంటి కార్యకలాపాలు చేయకూడదని తెలిపారు. 1997 ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం కఠినంగా శిక్షలు ఉంటాయని చెప్పారు. లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, ప్రిన్సిపల్ సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ అధికారి ఐ.మధుకర్, న్యాయవాది అభిసాగర్, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాస్టర్‌మైండ్స్ ప్రోత్సాహం

కావలి: పట్టణంలోని వివిధ కళాశాలల్లో జూనియర్ ఇంటర్మీడియట్ చదివి 2023 జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ సిలబస్‌లో ఎంపీసీ గ్రూప్‌లో 440, ఆపైన మార్కులు, బైపీసీలో 410, ఆ పైన మార్కులు, ఎంఈసీలో 450, ఆ పైన మార్కులు, సీఈసీలో 450, ఆ పైన మార్కులు సాధించిన విద్యార్థులను మాస్టర్‌మైండ్స్ యాజమాన్యం ప్రోత్సహిస్తున్నట్లు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివారం ఉదయం 10 గంటలకు కావలిలోని శ్రీచైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్, శాంతినగర్‌లో ప్రతిభ పురస్కారాల సర్టిఫికెట్‌తో పాటు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు నెల్లూరు బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపల్ బి. చైతన్యకుమార్ తెలిపారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్‌కు 9248722276 నంబరులో సంప్రదించాలన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని చైతన్యకుమార్ కోరారు.

42 మి.మీ. వర్షపాతం నమోదు

ఆత్మకూరు: ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకు 42 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయ అధికారులు తెలిపారు. అత్యధికంగా మర్రిపాడు మండలంలో 9.2 మి.మీ., కలువాయి మండలంలో 8.6, చేజర్లలో 5.2, ఏఎస్‌పేట 4.8, అనంతసాగరం 4.6, సంగం 3.4, ఉదయగిరి 3.2, ఆత్మకూరులో 3 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైనట్లు వివరించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు



పోలీస్‌స్టేషన్‌లో రేషన్ బియ్యంతో పట్టుబడిన బొలోరో ట్రక్కు

కొండాపురం: మండలంలోని చింతలదేవి సమీపంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న బొలెరో ట్రక్కును శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై షేక్ ఖాజావలి తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తూర్పుఎర్రబల్లి నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు 112 నంబర్ ద్వారా శుక్రవారం రాత్రి పోలీసులకు సమాచారం అందింది. దీంతో చింతలదేవి సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో సుమారు 60 బస్తాల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న బొలెరో ట్రక్కును పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనంలోని డ్రైవర్ మల్లికార్జున, వెంకటరమణయ్యపై కేసు నమోదు చేశారు. అనంతరం సివిల్ సప్లయిస్ అధికారులకు సమాచారం ఇవ్వగా సివిల్ సప్లయిస్ డీటీ జనార్దన్ రేషన్ బియ్యాన్ని వింజమూరు ఎంఎల్‌సీ పాయింట్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా రేషన్ బియ్యం అక్రమ తరలింపులో కావలికి చెందిన ఓ యూట్యూబ్ చానల్ విలేకరి పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బొలెరో ట్రక్కు రిజిస్ట్రేషన్ సైతం సదరు విలేకరి పేరుపైనే ఉన్నట్లు సమాచారం.

అభివృద్ధి, సంక్షేమంతో కొత్త ఒరవడి

- దేశానికే ఆదర్శ సీఎం జగనన్న
- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



లబ్ధిదారులకు బుక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: వినూత్నమైన సంక్షేమ పథకాలు, రాష్ట్ర పురోగతికి శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికి అభివృద్ధి, సంక్షేమంలో కొత్త ఒరవడిని చూపించారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. పట్టణంలోని 27వ వార్డులో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ప్రతి ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించి బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం అమల్లో సీఎం జగన్ దేశానికి ఆదర్శమయ్యారన్నారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని తెలిపారు. మిగతా రాష్ట్రాల్లో కూడా ప్రతి ఒక్కరూ జగన్‌లా పరిపాలన చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. ప్రభుత్వమంటే పేదలకు ప్రాధాన్యం ఇవ్వడమని, పేదవాడి బతుక్కిఅండగా ఉంటేనే నిజమైన అభివృద్ధి సాధిస్తారనే సిద్ధాంతాన్ని ముఖ్యమంత్రి నమ్మారన్నారు. పేదలకు ప్రాధాన్యమిస్తూ నాలుగేళ్ల ప్రభుత్వ కాలంలో రూ.2.31 లక్షల కోట్లు డీబీటీ ద్వారా అందించారని వివరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక సర్వే చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఐదు లక్షల కుటుంబాల్ని ఆర్థికంగా, సామాజికంగా అన్ని విధాలుగా సంక్షేమ పథకాల ద్వారా మెరుగైన స్థితికి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని కేంద్రమే గుర్తించిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వెన్నుపోట్లు పొడిచే చంద్రబాబు రాష్ట్ర ప్రజల మనస్సు గెలిచిన ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి చివరికి టీడీపీని, ఆ పా బ్యాంక్ బ్యాలెన్స్‌ను దుర్మార్గంగా దోచుకున్న దొంగ చంద్రబాబు అన్నారు. దొంగ ఓట్లు చేర్పించడంలో చంద్రబాబు దిట్ట అని, ఇప్పుడు ఆధార్‌తో లింక్ కావడంతో దొంగ ఓట్ల బండారం బయటపడిందన్నారు. చంద్రబాబు డ్వాక్రా మహిళలను మోసం చేస్తే, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళల హామీని నెరవేరుస్తూ నాలుగు సార్లు సాయం అందించారని వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిల్లల్ని ప్రయోజకుల్ని చేస్తుంటే, కేసులు, రౌడీషీట్లు పెట్టించుకోమని, కార్యకర్తలు ఎన్ని కేసులు పెట్టించుకుంటే అంత పెద్ద పదవి ఇస్తామని లోకేశ్ చెబుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, పానుగోటి అనురాధ, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కేతిరెడ్డి శిఖర్‌రెడ్డి, కలికి శ్రీనివాసులురెడ్డి, కలికి గిరీష్‌రెడ్డి, కలికి శివప్రియ, షేక్ నాయబ్‌రసూల్, నాగేశ్వరమ్మ, షేక్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

కాపులకు అండగా ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: ప్రభుత్వం వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా కాపు, బలిజ, తెలగ, ఒంటి తెగలకు చెందిన 45 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు ఏటా రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేస్తూ అండగా నిలుస్తోందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి తెలిపారు. కావలిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా 'వైఎస్సార్ కాపు నేస్తం' పథకాన్ని అమలు చేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాపుల మనస్సుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలో ఉండగా కాపులను అన్ని రకాలుగా దగా చేశాడన్నారు. కాపు రిజర్వేషన్ల అమలుతో పాటు ఏడాదికి రూ.వెయ్యి కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చకుండా వంచించాడని విమర్శించారు. చంద్రబాబు అవినీతి ప్రజలందరికీ తెలుసునని, చేసిన పాపాలు పండి ఆయన జైలు పాలయ్యారని చెప్పారు. చంద్రబాబు స్కిల్ స్కాంలో అరెస్ట్ అయి జైల్లో ఉంటే పవన్‌కళ్యాణ్ పరామర్శకు వెళ్లి పొత్తులు మాట్లాడుకుని వచ్చారన్నారు. బీజేపీతో సంసారం చేస్తూనే టీడీపీతో కలిశారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌తో యుద్ధమంటే 5 కోట్ల మంది ప్రజలతో చేయడమేనన్నారు. యుద్ధం ఆల్‌రెడీ మొదలైంది చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల పతనం ఆరంభమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ చిత్రపటాన్ని ప్రపంచ పటంలో పెడతానన్న చంద్రబాబు స్కిల్డ్‌గా అవినీతి ఎలా చేయాలో దేశానికి చూపించాడన్నారు.

సినిమా డైలాగ్‌లు ప్రజలు నమ్మరు



నందవరంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- రికార్డ్ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమం
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): ప్రజల అవసరాలపై కనీస పాటి అవగాహన లేని వారు సినిమా డైలాగ్‌లు చెబితే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మర్రిపాడు మండలం నందవరంలో శనివారం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత నందవరంలోని దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల బ్రోచర్లను ప్రజలకు అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డ్ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. నాలుగేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నందవరం సచివాలయం పరిధిలో రూ.18 కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించిందన్నారు. గత ప్రభుత్వం ఇందులో పది శాతం కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. సోమశిల హైలెవల్ కెనాల్ ద్వారా ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో రైతులకు, ప్రజలకు తాగు, సాగునీరు అందించేందుకు ధృడ సంకల్పంతో పని చేస్తున్నామన్నారు. వచ్చే రెండేళ్ల కాలంలో భూసేకరణ, పరిహారం చెల్లించడంతో పాటు హైలెవల్ కెనాల్ పనులను కూడా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించామన్నారు.నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ యంత్రాంగంతో సమీక్ష సమావేశాలు నిర్వహించామన్నారు. ఇప్పటి వరకు 26 వేల నోషనల్ ఖాతాల సమస్యలు, 8 వేల సాదాబైనామా కేసులు పరిష్కారమయ్యాయన్నారు. 7 వేల చుక్కల భూముల సమస్యల పరిష్కారం కోసం మరికొద్ది రోజుల వ్యవధిలోనే కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్లతో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సమీక్ష సమావేశం నిర్వహించనున్నామన్నారు.

యువతకు మెండుగా ఉద్యోగాలు

ఆత్మకూరు మండలంలోని నారంపేట పారిశ్రామికవాడలో త్వరలోనే ఒక పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, నవంబరు 2న నియోజకవర్గంలోని యువతీ, యువకులకు మరో జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తెలిపారు. నవంబరు 12న నియోజకవర్గ స్థాయిలో రైతు సదస్సు నిర్వహించి లాభదాయక వ్యవసాయంపై నిపుణుల ద్వారా రైతులకు శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలపై వారికి అవగాహన కల్పిస్తామన్నారు. నందవరం గ్రామానికి చెందిన శ్రీమహాలక్ష్మీ, లక్ష్మీదేవి పొదుపు గ్రూపులకు వైఎస్సార్ ఆసరా కింద మంజూరైన రూ.7.7 లక్షల చెక్కులను మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, మర్రిపాడు తహసీల్దారు సంజనా సిన్హా, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కోనంకి శ్రీనివాసులునాయుడు, ఒంటిద్దు కృష్ణారెడ్డి, రామ్మోహన్ యాదవ్, ప్రసాద్ యాదవ్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి సాధించండి

- సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్



ఆత్మకూరు ఐటీఐ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాజేష్

ఆత్మకూరు: సాంకేతిక విద్య నేర్చుకుంటున్న విద్యార్థులు నైపుణాభివృద్ధితోనే ఉజ్వల భవిష్యత్ నిర్మించుకోగలరని సీనియర్ సివిల్ జడ్జి బి రాజేష్ అన్నారు. పట్టణంలోని బీఎస్సార్ ఐటీఐ కళాశాలలో శనివారం చట్టాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో కష్టపడి విద్యార్థులను కళాశాలలకు పంపుతారని, పలు ఆకర్షణలకు గురై పెడత్రోవ పట్టే అవకాశం ఉందని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన హితవు పలికారు. చట్టాలు తెలుసుకుని వాటి ప్రకారం నడవడికను నేర్చుకోవాలన్నారు. సాంకేతిక విద్యతో తామే సొంతంగా ఉపాధిని పొందేలా చిన్న పరిశ్రమలు స్థాపించుకోవచ్చునని, ఆ దిశగా నూతన పరిశ్రమలు స్థాపించేలా ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవా అధికారి సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఎల్‌వీ రమణయ్య, ప్రిన్సిపల్ బి ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సహాయం



సహాయం అందజేస్తున్న సంస్థ నిర్వాహకులు

కావలి: పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జిపై రెండు రోజుల క్రితం జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన స్థానిక తుఫాన్‌నగర్‌కు చెందిన సయ్యద్ హబీమున్నిసాకు శనివారం సంయుక్త సేవా సంస్థ రూ.16 వేల నగదు, 50 కేజీల బియ్యాన్ని అందజేసింది. సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బెజవాడ రవికుమార్, సంస్థ సభ్యులు ఎం.అజిత్‌బాబు, మువ్వలదుర్గారావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ రెండు నెలల క్రితమే భర్తను కోల్పోయిందని, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, బతుకుదెరువు కోసం పనికి వెళ్లి వచ్చే సమయంలో ఆటో బోల్తాపడి చేతికి బలమైన గాయాలు కావడంతో కొన్ని నెలలు ఇంటికే పరిమితం కావాల్సి ఉంటుందని చెప్పారు. హబీమున్నిసా మాట్లాడుతూ తన కుటుంబానికి అండగా నిలిచిన సంయుక్త సేవా సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో తన భర్త చనిపోయిన తర్వాత అంత్యక్రియలకు రూ.8,500 అందజేసి ఆదుకోవడమే కాకుండా తన ముగ్గురు ఆడపిల్లలకు సంస్థ సహకారం అందిస్తోందని తెలిపారు.

'సక్షం' సేవలు నిరుపమానం



ట్రై సైకిళ్లు అందజేస్తున్న ఆర్డీఓ, సక్షం సేవా సంస్థ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు

కావలి: 'సక్షం' సేవా సంస్థ అందిస్తున్న నిరుపమానమని, సంస్థ నిస్వార్థ సేవలను దివ్యాంగులు వినియోగించుకోవాలని కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్ పిలుపునిచ్చారు. శనివారం సక్షం సభ్యులు ఆర్డీఓ కార్యాలయంలో మూడు చక్రాల సైకిల్‌ను అందజేశారు. రెండు చక్రాల సైకిల్ తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయం వచ్చే నడవలేని వృద్ధులు, దివ్యంగుల కోసం, మరొక సైకిల్ రెండు కాళ్లు లేని కందుకూరు అజయ్ కుమార్‌కు అందజేశారు. సక్షం జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.మాధవరెడ్డి మాట్లాడుతూ సంబంధిత అధికారులు కోరితే పట్టణంలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాలకు చక్రాల సైకిళ్లు అందజేస్తామన్నారు. తహసీల్దార్ మాధవరెడ్డి మాట్లాడుతూ సక్షం సేవలు అభినందనీయమన్నారు. ఈ ట్రై సైకిళ్లను ఉలవపాళ్ల తెలుగు బాప్టిస్ట్ సంఘం అందజేసిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ శాఖ చైర్మన్ రవిప్రకాష్, సక్షం జిల్లా కార్యవర్గ సభ్యుడు మంగళగిరి వేణుగోపాలరావు, పట్టణ కార్యదర్శి నాగమణి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి జగనన్న ఆరోగ్య సురక్ష



సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

సంగం: మండలంలోని అన్నారెడ్డిపాళెంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జెడ్పీ సీఈఓ చిరంజీవి, డీపీఓ సుస్మితారెడ్డి పరిశీలించారు. డీపీఓ సుస్మితారెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారని, దీనిని పరిశీలించేందుకు జెడ్పీ సీఈఓతో కలిసి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంట్లో ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తోందని, సెప్టెంబర్ 30వ తేదీ నుంచి క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పిస్తారని, ఆరోగ్యశ్రీ మొబైల్ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకుని, తద్వారా సేవలు పొందవచ్చునని వివరించారు.

చవితి వేడుకలకు అనుమతులు తప్పనిసరి

కొండాపురం: వినాయకచవితి వేడుకలకు గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకునే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని కొండాపురం ఎస్సై షేక్ ఖాజావలి శనివారం తెలిపారు. విగ్రహం ఏర్పాటు ప్రదేశం, నిమజ్జనం తేదీ, ఎక్కడ నిమజ్జనం తదితర వివరాలు తప్పనిసరిగా పోలీసులకు తెలియజేయాలన్నారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. డీజే, మైక్ సిస్టమ్‌లకు కూడా పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు బట్టేపాడు బాలికలు



విద్యార్థులను అభినందిస్తున్న బట్టేపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

ఆత్మకూరురూరల్: నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఈ నెల 15న జరిగిన జిల్లా స్థాయి కుస్తీ పోటీల్లో ఆత్మకూరు మండలం బట్టేపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అండర్–14 విభాగంలో ఇద్దరు, అండర్–17 విభాగంలో ఒక్కరు రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. అండర్ –14 విభాగంలో 8వ తరగతి విద్యార్థిని షేక్ హసీనా, 6వ తరగతి విద్యార్థిని ఎస్.మీనాక్షి, అండర్ –17 విభాగంలో 9వ తరగతి విద్యార్థిని ఎ అర్చన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం పెంచలయ్య, పీఈటీ వెంకటకృష్ణయ్య తెలిపారు. సెప్టెంబరు 21, 22, 23 తేదీల్లో కృష్ణా జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

తోలుబొమ్మల తయారీకి సొంత భవన నిర్మాణం



ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హాతో మాట్లాడుతున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మర్రిపాడు మండలం డీసీపల్లిలోని ప్రపంచ ప్రఖ్యాత తోలు బొమ్మలాట కళాకారుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు సొంత భవన నిర్మాణానికి ఏర్పాట్లు సిద్ధం చేశామని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. డీసీపల్లిలో బొమ్మలాటల కళాకారులు సొంత భవనం నిర్మించాలని ఎమ్మెల్యేను కోరగా, శనివారం పంచాయతీరాజ్ అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలతో మండలంలోని నందవరంలో అందజేశారు. ఎమ్మెల్యే ట్రైనీ కలెక్టర్, మర్రిపాడు తహసీల్దారు సంజనా సిన్హాతో మాట్లాడుతూ భవన నిర్మాణంపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దారు ఆనందరావు, ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్, పంచాయతీరాజ్ ఏఈ రామయ్య, బొమ్మలాట కళాకారుల సంఘం నాయకులు కుమార తిరుపాలు, పాళెం పుల్లయ్య, రంగారావు, వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

కావలి: దగదర్తి మండలం కట్టుబడిపాళెం ఉన్నత పాఠశాలలో శనివారం నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. నేషనల్ గ్రీన్ కోర్ సమన్వయకర్త వంశీచరణ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఓజోన్ పొర ఎంతగానో ఉపయోగపడుతుందని, ఓజోన్ పొర లేకపోతే అతినీల లోహిత కిరణాలు భూమిని చేరి క్యాన్సర్ వంటి భయంకరమైన జబ్బులను చర్మ వ్యాధులను కలుగజేస్తాయని వివరించారు పాఠశాల హెచ్‌ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో 250 మంది పిల్లలు గొడుగులతో పెద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేకపాటితో మర్యాద పూర్వక భేటీ



ఎమ్మెల్యేతో జెడ్పీటీసీ సభ్యురాలు పందిళ్లపల్లి



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికు పుష్పగుచ్ఛం అందిస్తున్న మర్రిపాడు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు):/అనుమసముద్రంపేట: మర్రిపాడు, అనుమసముద్రంపేట మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా శనివారం కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎంఈఓ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం తిరిగి ఏర్పడేందుకు, మంచి మెజార్టీ సాధించేందుకు తమ వంతు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులను కోరారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులు, మౌలాలి, సుధాకర్, రాజేంద్ర, ఏఎస్‌పేట జెడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, సయ్యద్ సందానీ బాషా, సిరాజ్, సూరా శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఐతా వెంకటేశ్వర్లు, ఇందూరు రాజేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు అండగా సాహో ఫౌండేషన్



మాట్లాడుతున్న వ్యవస్థాపకుడు నాగేశ్వర రావు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): తల్లీ, తండ్రి, తల్లిదండ్రులు ఇద్దరూ లేని చిన్నారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేలా ధృడ సంకల్పంతో సాహో ఫౌండేషన్ పనిచేస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపకుడు నిష్‌బిట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత పడచల నాగేశ్వరరావు అన్నారు. మర్రిపాడులో శనివారం ఎంపీపీ గంగవరపు లక్ష్మీదేవి, పలు శాఖల అధికారులు, దాతల సమక్షంలో ఫౌండేషన్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను చిన్నతనంలోనే తండ్రిని కోల్పోతే నిరుపేదరాలైన తన తల్లి పరిసర గ్రామాల్లో కూరగాయలు అమ్మి తనను చదివించడంతో తాను ఈ స్థాయికి చేరానన్నారు. తన వంటి నిర్భాగ్యులు చదువు కోసం ఇబ్బందులు పడకూడదని ఈ సంస్థను ప్రారంభించామన్నారు. మర్రిపాడు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే చిన్నారులు 205 మంది ఇలాంటి ఇబ్బందుల్లో ఉన్నట్లు వివరాలు సేకరించామన్నారు. కేవలం చదువుకునే చిన్నారులే కాకుండా భర్తను కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్న మహిళలు, భార్యను కోల్పోయి అనాథ జీవితం గడుపుతున్న పురుషులను కూడా తమ సంస్థ ఆదుకుంటుందన్నారు. ఈ ఫౌండేషన్ నిర్వహణ కోసం సలహామండలి సభ్యులుగా కలిశెట్టి రాజేంద్రకుమార్, కర్రావుల రమణయ్య, గంగాధర్, సుధాకర్, ప్రమీలను నియమించారు. కార్యక్రమంలో మర్రిపాడు వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, ఎంఈఓ 1 నజీర్‌బాషా, ఎంఈఓ–2 ధనలక్ష్మి, విశ్రాంత షార్ అసోసియేట్ డైరెక్టర్ సుబ్బారావు, విశ్రాంత ఏపీజీబీ జోనల్ మేనేజరు రమేష్, విశ్రాంత ఎంఈఓ సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంత రాజు, నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, మండలంలోని పలు ఉన్నత పాఠశాలల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసులు రద్దు చేయొద్దు

కావలి: కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఆర్టీసీ బస్సులను రద్దు చేస్తున్నారని, సింగిల్ రూట్లలో బస్సులు లేక ఇబ్బందిపడుతున్నామని ప్రయాణికులు వాపోయారు. శనివారం కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులునిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలు తమ సమస్యలు తెలియజేశారు. తరచూ సిద్దనకొండూరు- నెల్లూరు బస్సును రద్దు చేస్తున్నారని, మనుబోలుపాడుకు చెందిన కె.వెంకటేశ్వర్లు కోరగా సింగిల్ రూట్ బస్సులను ఎప్పుడు రద్దు చేయమని డీఎం తెలిపారు. సాయంత్రం 7 గంటల తర్వాత ఉదయగిరి రూటులో బస్సులేక ఇబ్బంది పడుతున్నామని జలదంకి గ్రామస్తుడు వంటేరు రాకేష్ తెలుపగా 7.30 గంటల కడప బెంగళూరు బస్సులో ప్రయాణించవచ్చని డీఎం సూచించా. తెల్లపాడు బస్సును పునరుద్ధరించమని ఆ గ్రామ ప్రజలు కోరగా పరిశీలించి బస్సును తిరిగి ప్రారంభిస్తామన్నారు. దుత్తలూరు మీదుగా కావలి-పామూరు మధ్య బస్సు ఏర్పాటు చేయమని ఆ గ్రామానికి చెందిన విష్ణు, నరసింహారావు కోరగా, సర్వే చేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇటీవల నాన్ స్టాఫ్ బస్సుకు జరిగిన ప్రమాదంలో తన తలకు తీవ్రగాయమై త్రుటిలో ప్రాణాపాయం తప్పిందని, డ్రైవర్లు సెల్ ఫోన్లో మాట్లాడుతూ, డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కావలికి చెందిన బాలానాగరాజు ఆవేదన వ్యక్తం చేయగా, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎం హామీ ఇచ్చారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కేవీఆర్ బాబు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



వరికుంటపాడు మండలం తోటల చెరువు పల్లిలో కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ

ఉదయగిరి: వచ్చే నవంబరులో వర్షాలు పడి వ్యవసాయ పనులు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున సెప్టెంబరు నుంచి నవంబరు వరకు ఉపాధి కూలీల సంఖ్యను బాగా పెంచాలి ఉదయగిరి నియోజకవర్గ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ గాయత్రిదేవి సూచించారు. ఆమె శనివారం వింజమూరు మండలంలో ప్లాంటేషన్ పనులు, తోటల చెరువుపల్లిలో జరుగుతున్న ఉపాధి పనులు పరిశీలించి కూలీలతో మాట్లాడారు. వరికుంటపాడు మండల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రోజుకు 32 వేల మంది కూలీలు టార్గెట్ లక్ష్యం దిశగా ఉన్నామన్నారు. ముఖ్యంగా ఎస్టీ, ఎస్సీ వర్గాల కుటుంబాలకు ఉపాధి పనులు కల్పిస్తున్నట్లు చెప్పారు. పనులు పారదర్శకంగా జరిగేలా చూస్తున్నామన్నారు. అవినీతి, అవకతవకలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. వైఎస్సార్ జలకళ ద్వారా బోర్లు రిగ్గింగ్ చేయడం ప్రారంభించామని చెప్పారు. ఆమెతో పాటు ఏపీఓ వెలుగోటి శ్రీనివాసులు, క్లస్టర్ టీపీ చెన్నయ్య తదితరులు ఉన్నారు.